# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట




బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## వైభవంగా పోచమ్మ బోనాలు

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రత్యేక పూజలు
- పాత బజార్, బూరెడ్డిపల్లి, 10వ వార్డ్ పోచమ్మ దేవాలయాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే

**జడ్చర్ల, ఆగస్టు 19,ప్రభాతవార్త:** జడ్చర్లలోని 10వ వార్డులోని పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాత బజార్ ఊరకుంట పోచమ్మ తల్లి దేవాలయం, బూరెడ్డిపల్లి పోచమ్మ దేవాలయం, 10వ వార్డ్ పోచమ్మ తల్లి దేవాలయంల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతలను దర్శించుకున్నారు.బోనాల వేడుకలు సాంప్రదాయ వైభవంగా, అంగరంగ వైభవంగా జరగడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. బోనాలు తెలంగాణ ఆచార వ్యవహారాలకు ప్రతీక. తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి, గ్రామాల అభివృద్ధి మరింతగా కొనసాగాలి" అని ఆయన అన్నారు. బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

### రుణాలు అందించడంలో
## బ్యాంకులు ముందుండాలి

ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశం

**నారాయణ పేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో జరిగిన డీసీసీ సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, రైతులు, చిన్నతరహా పరిశ్రమలకు సకాలంలో రుణాలు అందించడంలో బ్యాంకులు ముందుండాలని సూచించారు ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, వ్యవసాయ మౌలిక వసతులు, ఎన్ఆర్ఎల్ఎం, పీఎం ఈజీపి పథకాల కింద అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని – మిగతా4లో..



వసతి గృహ పై కప్పును పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

### విద్యార్థుల అభివృద్ధి కోసం
## అవసరమైన చర్యలు చేపట్టాలి

గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల టౌన్ ఆగస్టు 19, ప్రభాతవార్త:** వసతి గృహంలో అనుకూల వాతావరణాన్ని కల్పించి, విద్యార్థుల అభివృద్ధి కోసం అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో – మిగతా2లో..

## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

**దామరగిద్ద, ఆగస్టు 19 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్‌లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్‌ను కలెక్టర్ ఆదేశించారు.




## వాగు దాటాలే..

పాఠశాలకు పంపించాలంటే భయపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నాగర్‌కర్నూల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నాగర్‌కర్నూల్ మండలం చర్ల తిర్మలాపూర్ నుంచి ఉయ్యాలవాడ మధ్య ఉన్న నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సి వస్తుంది. తిర్మలాపూర్‌లో పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు పట్టణంలోని పాఠశాలకు బుట్టిలో వాగును దాటాల్సిన పరిస్థితి నెలకొంది. కావున అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి సమస్యను తీర్చాలని కోరారు.

*నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త*




సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## అప్రమత్తం..

- ప్రజలను పాత,ఇండ్లలో నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- లోతట్టు ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఉంచాలి
- కలెక్టర్ విజయేందిర బోయి
- వర్షాలు,సహాయక చర్యలపై వెబెక్స్ ద్వారా సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు19,ప్రభాతవార్త:** జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్షాలు,సహాయక చర్యలు,ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ప్రాధాన్య కార్యక్రమాలపై ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు, ఎం.పి.ఓ.లు, ఏ.పి.ఎం.లు, ఏ.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల వలన పాక్షికంగా,పూర్తిగా దెబ్బతిన ఇండ్లకు ప్రభుత్వం నుండి అందే సహాయం అందించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను ఆమె ఆదేశించారు.చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు.వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎం.పి. ఓ లు,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు.ఇప్పటివరకు మొదలు పెట్టని ఇండ్లను మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని అన్నారు.స్లాబ్ వరకు నిర్మాణం అయిన ఇండ్లను త్వరగా ఆగస్టు 24 వరకు – మిగతా2లో..

### వర్షాలకు ఎలాంటి ప్రాణం ఇష్టం జరగకుండా
## చర్యలు తీసుకోవాలి

వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి





సరళ సాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ విజయేంద్ర బోయి

**వనపర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు.సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ.చంద్రశేఖర్, ఈఈ. జగన్మోహన్, తహశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

గద్వాలలో ముగ్గురు నిందితులు అరెస్ట్

మక్తల్‌లో గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు




సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మొగలయ్య



గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

**గద్వాల, మక్తల్ టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలో వున్న ప్లై ఓవర్ కింద గంజా యి విక్రయించే ముఠాను గద్వాల పోలీసులు అదు పులోకి తీసుకునీ రిమాండ్‌కు తరలించారు. గంజా యి ముఠాలోని పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను విచారించగా వారినుండి 1.65కేజీల గంజాయిని, మూడు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం గద్వాలపట్టణ పోలీస్‌స్టేషన్లో ఏర్పా టుచేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మొగల య్య మాట్లాడుతూ షోలాపూర్ నుండి గంజాయిని తీసుకొచ్చి గద్వాల,అయిజ పట్టణాలలో యువతకు అమ్ముతున్నట్లు వారు తెలిపారు. వారిలో గద్వాల షెరెల్లివీదికి చెందిన భాషామియాను,అయిజ పట్ట ణానికి చెందిన పూర్ణ అజయ్, చాకలి పరుష రా ముడులను అదుపులోకి తీసుకున్నారు. వీరు గత ఆరునెలల నుంచి ఈవ్యాపారం చేస్తున్నారని, ఇప్ప టివరకు 30మందికి గంజాయి విక్రయించినట్లు డీఎస్పీ తెలిపారు.గంజాయి ముఠాలో ఇంకా చాలా మంది వున్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుని గంజాయి విక్రయాలను నిర్మూలిస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ యువతమ త్తును వీడాలనీ సూచించారు. యువత మత్తుకు బానిసలై భౌష్యత్తును పాడు చేసుకోవద్దని తెలి పారు.గంజాయి నిదుతులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్ ఐ కల్యాణ్ కుమార్ ను,చంద్ర య్య, వీరేశ్, కిరణ్ లను డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సిఐ టంగుటూరు శ్రీనివాస్, ఎస్ ఐలు పాల్గొన్నారు.

**గంజాయి ముఠా గుట్టురట్టు**

మక్తల్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కొందరు యువకులు గంజాయిని సరఫరా చేస్తున్నారని టాస్క్ ఫోర్స్ పోలీసులు కొందరు అనుమానితులను అరెస్టుచేసి అదుపులోకి తీసుకున్నారు.పట్టుపడ్డ యువకుల దగ్గర 20గ్రాముల ప్యాకె ట్లు దాదాపు 30స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిని అడిగి తెలుసుకోగా మరికొందరు పేర్లు చెప్పారు. పోలీసులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు ఈ గంజాయిని కర్ణాటక ప్రాంతంలోని గుర్మి ట్కాల్ ప్రాంతం నుండి మన ప్రాంతానికి తీసుకొచ్చి – మిగతా4లో..



శ్రీశైలం 10గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న వరద

## ఉగ్ర కృష్ణమ్మ

- ప్రాజెక్టులకు భారీ వరద
- శ్రీశైలం డ్యాంకు 3.90లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 10గేట్లు 14అడుగులు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల
- జూరాల నుంచి 40 గేట్ల ద్వారా దిగువకు..
- ఈ ఏడాది అత్యధిక వరద నమోదు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీ వరద వచ్చి చేరుతున్నది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. దీంతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. కర్ణాటకలోకి ఆల్మట్టి – మిగతా4లో..

## పేదోడి ఆత్మగౌరవ ప్రతీక... రేషన్ కార్డు

- ప్రజా ప్రభుత్వంలో ఎవరూ ఆకలితో ఉండరు...
- మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు, 1619 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తి
- గుడిగాన్‌పల్లి, మాధారం గ్రామాలకు రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనాల మంజూరు
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**ఊర్కొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రేషన్ కార్డులను అందించి రేషన్ షాపులలో సన్నబియ్యాన్ని సరఫరా చేసి 3 పూటల భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి అర్హత కలిగిన పౌరులకు రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఇది కీలకం" అని పేర్కొన్నారు. పేదోడి ఆత్మగౌరవ ప్రతీకగా కొత్త రేషన్ కార్డులని, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ పాలక మండలి సభ్యులతో కలిసి ఆలయ ఆవరణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని, అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, మా పాలనలో ఎవరూ ఆకలితో ఉండరని, ప్రతి అర్హుడికి – మిగతా2లో..

### గుడులే టర్గెట్‌గా
## దొంగతనాలు

- సీసీ ఫుటేజ్‌తో దొంగ పట్టివేత
- రు.3లక్షల 96వేల 200నగదు, రెండు బైకులు స్వాధీనం
- భూత్పూర్ పీఎస్‌లో మీడియా ఎదుట దొంగను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ డి జానకి

**భూత్పూర్,ఆగస్టు 19,ప్రభాతవార్త :** గుడులే టార్గెట్‌గా రెండేళ్లుగా వరుస దొంగతనాలకు పాల్పడుతూ మంగళవారం సీసీకుంట మండలం అమ్మాపూర్‌వద్ద పోలీసుల తనిఖీలో దొరికిపోయిన తోకకరుణాకర్‌ను సీసీఫుటేజ్‌ల ఆధారంగా గత నేరాలను గుర్తించి – మిగతా4లో..




నగదుతో పాటు నిందితుడిని మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్




## లూయిస్ డాగూరి చిత్రపటానికి నివాళి

**రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న ఫోటోగ్రాఫర్లు**

**వీపనగండ్ల ఆగస్టు 19,ప్రభాతవార్త:** ఫోటోగ్రఫీ పితామహుడు చిత్రపటానికి ఫోటో గ్రాఫర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వ సందర్భంగా ఆ పితామహుని తలుచుకొని ఆయన ఫోటో గ్రాఫ్ ను కనిపెట్టకపోతే అనేక సంఘటనలుచిత్రాలు మనముందు ఇప్పటికీ ఉండేవి కావని ఆయన దాదాపు 100ఏళ్ల సంవత్సరాల కిందట ఈ ఫోటోగ్రాఫ్‌ని కనిపెట్టడం వల్లనే మన సంతతి మన కుటుంబాలు అనేక రకాలైనటు వంటి ఫోటోలను మనం గుర్తుపెట్టుకోవాల్సి వస్తుందని వాటిని చూసుకుంటున్నామని వారు అన్నారు. అనంతరం ఆయన జ్ఞాపకార్థం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఫోటోగ్రాఫర్లు పండ్లు అందించి వారికి ఆయనను గుర్తు చేశారు అంతకన్నా ముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ జ్యోతిబాపూలే జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఫోటో గ్రాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తుగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## రైతులు మామిడి తోటల సస్యరక్షణపై సూచనలు

**వీపనగండ్ల ఆగస్టు 19, ప్రభాతవార్త:** 30 సంవత్సరాలకు పైబడ్డ మామిడి తోటలపై సశరక్షణ విధానాలు రైతులు ఏ విధంగా పాటించాలి అనే అంశంపై మంగళవారం నాడు రైతు వేదికలో రైతు నేస్తం ద్వారా రైతులకు తగు సూచనలు సలహాలు ఆన్లైన్ ద్వారా శాస్త్రవేత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ ఏడి చంద్రశేఖర్ మరియు హార్టికల్చర్ అధికారి కృష్ణయ్య తదితరులు హాజరై తగు సూచనలు చేశారు.



వీడియో కాన్ఫరెన్సు వీక్షిస్తున్న అధికారులు

రైతులు 30 సంవత్సరాలకు పైబడిన మామిడి తోటలు కర్తరింపులు మరియు రెండు కొమ్మలను తీసివేసే విధానంపై సూచనలు చేశారు ఎండు కొమ్మలు కత్తిరింపులు అనేటటువంటివి ప్రతి సంవత్సరం మామిడి తోటలకు సస్యరక్షణ కత్తిరింపులు చేసినప్పుడే గాలి వెలుతురు మామిడి తోట్లపై సమృద్ధిగా పడి పూత పిందె కాపు వేపుగా రావడానికి అవకాశాలు ఉంటాయని వారు రైతులకు సూచించారు. అంతేకాక వ్యవసాయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్న సందర్భంగా డ్రోన్ విధానమనేది చాలా రైతులకు అవసరమని దానితో పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్త వహించి పురుగుమందులు పిచికారి చేయాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తో పాటు రైతులు వంగల వెంకటరెడ్డి నక్క విష్ణు కావలి మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**డిఎంఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా**

**అమరచింత ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో డిఎంఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించి డాక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు, ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలలో ఆశావర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అమలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫిక్స్డ్ వేతనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చెప్పిన అమలు చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 వేలు ఇవ్వాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతి ఆదివారం తోపాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్ ఐదు లక్షల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 25న కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సుజాత, సునీత, నవనీత, సరోజ, జయ రాణి, సుశీల, సరస్వతి, అంజలి, రషీదా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ఉంటేనే గణేష్ మండపాలు ఏర్పాటు

**ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి**

**ఉప్పునుంతల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో అనుమతులు ఉంటేనే గణేష్ ఉత్సవాల మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. మండలంలోని గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మండపాలను ఏర్పాటు చేసుకుని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లు ఒక కాపీని స్థానిక పోలీస్ స్టేషన్లో సమర్పించి, మరో కాపీని గణేష్ మండపాల దగ్గర ఉంచుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపాల వద్దకు తనిఖీ చేయడానికి వచ్చే అధికారులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న కాపీని చూపించి తనిఖీ బృందానికి సహకరించాలని ఎస్సై వెంకట్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీలకు సూచించారు.

## పెండింగ్ పారితోషికం విడుదల చేయాలని ధర్నా

**నారాయణపేట టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఆశ వర్కర్లకు పెండింగ్ పారితోషికం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలో అర్బన్ హెల్త్ సెంటర్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రతినెల రెగ్యులర్ గా పారితోషికం అందజేయాలని, వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు.ఆశా కార్యకర్తలకు 50 లక్షల ఇన్సూరెన్స్, అంత్యక్రియల ఖర్చు 50 వేల రూపాయలు ఇస్తామన్న హామీ నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాకార్యకర్తలకు 18 వేల రూపాయలు ఇస్తామన్న హామిని రెండు సంవత్సరాలు గడుస్తున్న అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ఆగస్టు 25 న జిల్లా కలెక్టర్ ముందు ధర్నా జరుగుతుందని అప్పటి ప్రభుత్వం స్పందించని పక్షంలో సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మెడికల్ అధికారి డా. నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా లో ఉమాదేవి, నిర్మల, హైమావతి, వి.రాధిక,లక్ష్మి ‌ ్క, భాగ్య,లలిత శివమ్మ,,డి.భాగ్య, సునీత రాధిక,కల్పన తదితరులు ఉన్నారు.

## అప్రమత్తం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పూర్తిచేయాలని ఆదేశించారు.బిల్లులు చెల్లింపు పై సమీక్షించి పూర్తి చేసిన ఇండ్లకు దశల వారీగా నిర్మాణంబట్టి బిల్లులు చెల్లించాలని గృహ నిర్మాణ శాఖ పి.డి.ని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి ఓటర్ మ్యాపింగ్ నిర్వహి ంచాలని ఆదేశించారు. ఈ వెబెక్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి. సి.ఈ.ఓ వెంకటరెడ్డి, డి.ఆర్.డి ఓ నరసింహులు, డి.పి.ఓ పార్థసారథి, గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి ఆత్మగౌరవ ప్రతీక... రేషన్ కార్డు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రేషన్‌కార్డులు మంజూరు చేసి ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, 1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు. కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు. మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గుడిగాన్‌పల్లి, మాధారం గ్రామాలకు రూ.12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యూసుఫ్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రభుత్వ వెనుకబ డిన తరగతుల బాలుర వసతి గృహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం, వంటశాల, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య పౌష్టికాహారంతో పాటు సురక్షిత నివాసం కల్పించడమే ప్రభుత్వా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులు నివసిస్తున్న గదుల పైకప్పు పెచ్చులు కొడుతున్న పరిస్థితిని గమనించి, విద్యార్థులకు ప్రమాదం జరగకుండా గదుల మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థులను తాత్కాలికంగా పాఠశాలలోనే వసతిని కల్పించాలని వార్డెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల భవన నిర్మాణాన్ని సాంకేతికపరంగా పరిశీలించి, భవనంకు అవసరమైన మరమ్మతులపై అంచనా నివేదిక వెంటనే సమర్పించాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. వార్డెన్ ప్రతిరోజూ హాస్టల్‌కి హాజరు కావాలని, విద్యార్థుల అవసరాలు, సమస్యలు,వసతి గృహంలో ఉన్న పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. మెనూను కచ్చితంగా పాటిస్తూ, పోషకాహారంతో కూడిన మంచి భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, వర్షాలు కురుస్తున్నందున స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ అధికారి నిశిత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి రెడ్డి, వార్డెన్ జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం వర్షంలోనూ రోడ్డెక్కిన రైతాంగం

**ఆత్మకూర్ ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి అన్నం పెట్టే రైతులకు సమయానికి యూరియా అందించకపోవడంతో మంగళవారం రోజు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమకు యూరియా సరఫరా చేయాలంటూ మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో ఆత్మకూరు మరికల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నాకు మద్దతుగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఆత్మకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని అంతేకాకుండా మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రాతినిధ్య వహిస్తున్నప్పటికీ సొంత జిల్లాలోని రైతులు యూరియా దొరకక అవస్థలు పడుతున్న విషయాన్ని గమనించలేరా అంటూ వారు తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. గడచిన పది రోజులుగా ఉదయ మారు గంటల నుంచి సాయంత్రం 6 వరకు రైతులు తమకు యూరియా సరఫరా చేయాలంటూ ఆత్మకూరులోని సహకార సంఘం కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నప్పటికీ ఇటు అధికారులు గానీ అటు ప్రజాప్రతితులు గాని స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు తమకు యూరియా సరఫరా చేసే వరకు ఇక్కడి నుండి విశ్రమించేది లేదంటూ రోడ్డుపై దిష్మించుకుని

### అధికారుల హామీతో ధర్నా విరమణ...



ఆత్మకూరులోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మకూరు మరికల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న రైతులు



ధర్నా నిర్వహిస్తున్న రైతులను ఉద్దేశించి మచ్చ చెబుతున్న ఆత్మకూరు సీఐ శివకుమార్

కూర్చుంది పోవడంతో వెంటనే ఆత్మకూరు ఎస్సై నరేందర్ శివకుమార్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజె చెప్పారు. ఇప్పటికే వరి నాట్లు వేసుకొని నెల రోజులు పూర్తవుతున్నప్పటికీ యూరియా సరైన సమయంలో పంటలకు వాడకపోతే కనీస దిగుబడి కూడా రాకుండా తాము తీవ్ర నష్టాలను చెవి చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదనతో అధికారులను వేడుకోగా సాయంత్రం వరకు యూరియాను తెప్పించి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మరియు బీజేవైఎం నాయకులు చంద్రన్న మహేష్ వెంకట్ రాములు, ఎల్లన్న, రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## బెనిఫిట్ స్కీములకు దూరం అవుతున్న రిటైర్మెంట్ ఉద్యోగస్తులు

**వీపనగండ్ల. ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ విధానాల కారణంగా బెనిఫిట్ స్కీములకు రిటైర్మెంట్ ఉద్యోగస్తులు దూరమవుతున్నారు వారు రిటైర్మెంట్ అవుతున్న రోజు ఇవ్వవలసిన బెన్ఫిట్ స్కీములు ఏవైతే ఉన్నావో అవి రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు రెండు మూడు సంవత్సరాలు దాటిన వారి చేతికి అందడంలేదని వనపర్తి డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాసులు అన్నారు. ఆయన మంగళవారం నాడు వీపనగండ్ల పిహెచ్‌సిలో పనిచేస్తున్న దయామణి సిహెచ్ఓ రిటైర్మెంట్ అయ్యారు.ఆమెకు వీడ్కోలు సమావేశం పిహెచ్సి సిబ్బంది డాక్టర్ వంశీ కృష్ణ డాక్టర్ రాజశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వనపర్తి డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. ప్రతి ఉద్యోగస్తునికి రిటైర్మెంట్ అనేది సర్వ సాధారణమని అయితే ఉద్యోగంలో ఉన్నంతకాలం వారు చేసిన సేవలు గుర్తుకు వస్తాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిహెచ్ఓ శ్రీమతి దయామని తన 39 సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య కేంద్రంలో



పేషంటును పరిశీలిస్తున్న డి ఎం హెచ్ ఓ

ఎన్నో సేవలు అందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారుతూ వస్తున్న సందర్భంలో వారి ఆలోచనలో వచ్చేటటు వంటి తేడాలను ప్రభుత్వ ఉద్యోగస్తులపై రుద్దడం జరుగుతుందని గతంలో ఉద్యోగ స్తులు రిటైర్మెంట్ అవుతే వారికి వచ్చే బెనిఫి ట్ స్కీములు అదే మరుసటి రోజు వారి అకౌంట్ ఖాతాలో వచ్చేవి అని కానీ ఇప్పుడు సంవత్సరాలు గడుస్తున్న అవి అందడం లేదని ఆయన అన్నారు ఉద్యోగస్తులు రిటై ర్మెంట్ అయిన తర్వాత వారి ఆయుర్ ఆరో గ్యాల కోసం వాటిని దాచుకోవడం జరుగు తుందని వారికి వచ్చే ఉద్యోగంలోనే వాటిని పొదుపు చేసుకోవడం జరుగుతుందని అటువంటి ఆర్థికపరమైనటువంటి డబ్బులు కూడా ఈ రోజు ఉద్యోగస్తులకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయిన మహిళను వారి యొక్క పల్స్ రేట్ వారి ఆరోగ్య పరిస్థితి మరియు పుట్టిన బిడ్డ ఆరోగ్య పరిస్థితులను ఆయన పరిశీలించారు . సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు వేరేకంగా ఉన్నాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వాటి మెరుగు కోసం ఆయాలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు రెగ్యులర్గా కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు ఆదేశించారు .ఈ కార్యక్రమంలో రాము రాఘవేంద్ర తదితర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమెకు వైద్య అధికారులు జిల్లా అధికారి సన్మానం చేసి సత్కరించారు.

## గోవర్ధనగిరిలో ఘనంగా బోనాల పండగ



బోనాలు ఎత్తుకొని వెళుతున్న మహిళలు

**వీపనగండ్ల ఆగస్టు19, ప్రభాతవార్త:** ముక్కార్తి రాక సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో బోనాల పండుగ వెల్లువా కొనసా గుతుంటది అయితే వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సుంకులమ్మ బోనాల పండుగ మంగళవారం నాడు ఆ గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆడపడుచులు బోనమెత్తి సుంకులమ్మ దేవతకు సిగం ఊగుతూ పాటలు పాడుతూ తప్పేట్లతో శబ్దం చేస్తూ ఎంతో ఆడంబరంగా బోనాలకు పసుపు కుంకుమలతో బొట్లు పెట్టి ఆడపడుచులు బోనం ఎత్తుకొని సుంకులమ్మ దేవత దగ్గరకు బయలుదేరుతారు. ఈ పండుగకు వివిధ గ్రామాలలోని ఆడపడుచులు తమ బంధువుల ఇండ్లకు వచ్చి గొప్పగా నిర్వహించుకుంటారు. ఈ పండుగ వైవిధ్యాలను తలుచుకుంటూ గ్రామ పెద్దలు ముందుండి జరిపిస్తారు.

## అభ్యసన సామగ్రి మేళా వాయిదా

**ఉప్పునుంతల, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈనెల 20న నిర్వహించాల్సిన అభ్యసన సామాగ్రి మేళాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖధికారులు పేర్కొన్నారు. అల్పపీడనంతో వర్షాల అధికమవుతుండడంతో పాటు ఈనెల చివరి వారంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సైతం రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు స్పందించిన సంబంధిత అధికారులకు మేళాను సెప్టెంబర్ 10 లోపల పూర్తి చేయాలని సూచనలు చేశారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన బోరు

**దామరగిద్ద, ఆగస్టు 19 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలోని శ్రీ భీమశంకర దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పనులకు భీష్మరాజ్‌ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్‌కుమార్‌రెడ్డి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత

**నారాయణ పేట ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలంగాణ జాగృతి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ మంగళవారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ జాగృతి అధ్యక్షుడు ఇత్తరి మారయ్య, క్రిస్టియన్ జాగృతి అధ్యక్షుడు డేవిడ్, ఎంబీసీ, సంచార జాతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, నాయకులు ఆనంద్ తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తిందని యూరియా కొరతపై కాంగ్రెస్ పార్టీ ఒక్కో చోట ఒక్కో మాట మాట్లాడుతోందని మండిపడ్డారు రాష్ట్రంలో యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం నిర్లక్ష్యం వందశాతం కారణమన్నారు రైతులు ముందస్తుగా పంట సాగు చేయడంతోనే యూరియా కొరత తలెత్తిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్తుంటే దానికి భిన్నంగా పార్లమెంట్ లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రియాంకా గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేపట్టారని అన్నారు. తెలంగాణకు రావాల్సిన యూరియాను కేంద్ర ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తోందని సోనియా గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు చెప్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వాదన అందుకు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే యూరియా సమస్య ఏర్పడిందన్నారు. ఏటా గజ్వేల్ లోని రేక్ పాయింట్ కు 21 వేల టన్నుల నుంచి 28 వేల టన్నుల సరఫరా కావాల్సి ఉండగా ఈ ఏడాది కేవలం 4,800 టన్నుల యూరియా మాత్రమే సరఫరా



మాట్లాడుతున్న బిసి జాగృతి నాయకులు

అయ్యిందదని, అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యం వహించిందో తెలిపో తున్నదని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకర్ణుడి తర హాలో మొద్దు నిద్ర పోతున్నదని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడి న తర్వాత పదేళ్ల పాటు ఎదురుకాని యూరియా సమస్య కాంగ్రె స్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎందుకు మొదలయ్యిందని నిలదీశారు. వానాకాలం పంట సీజన్ మొదలైన 80 రోజుల తర్వాత కూడా రైతులు యూరియా కోసం అగచాట్లు పడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. సకాలంలో యూరియా సరఫరా కాకపోగా అందుబాటులో ఉన్న యూరియా ను బ్లాక్ చేయడంతోనే రైతులు అగచాట్లు పడుతున్నారని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత తీర్చకుంటే తెలంగాణ జాగృతి నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

**వెల్దండ,ఆగస్టు19,ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు నెలవారి పారితోషకం వెంటనే విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు డాక్టర్స్ సింధుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ పని చేస్తున్న ఆశా వర్కర్లకు నేటికీ జులై పారితోషకమే రాలేదని, సరైన సమయంలో రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రతి నెల 30వ తేదీ లోపే చెల్లించాలని, కాంగ్రెస్ ఎన్నికలలో మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలను పెంచి ఆశాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆశాలు స్వప్న, మంగమ్మ, అనిత, పద్మ, వసంత, లక్ష్మితోపాటు తదితరులు ఉన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో బోధన సామగ్రి మేళ

**ఆత్మకూర్ ఆగస్టు 19, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు ఘనంగా విద్యాబోధన అభ్యాస సామాగ్రి మేల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ మరియు ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన విద్యాభ్యాస సామాగ్రి మేల చేపట్టిందని అందులో భాగంగానే ఆత్మకూరు మండలం గ్రామస్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన సామాగ్రి మేళాను వారు ఆవిష్కరించారు. వివిధ గ్రామాలలోని ఉపాధ్యాయులు తయారుచేసినటువంటి బోధన విద్యాభ్యాస సామాగ్రి మేళ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించి జ్ఞానోదయాన్ని పెంపొందించుకునేందుకు తోడ్పాటు అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల విద్యాధికారి బాలరాజు ఆత్మకూర్ ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి పలువురు ఆయా పాఠశాలల ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు ముత్యాలు ఆశయాలను కొనసాగిద్దాం

**వెల్దండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మహాత్ములు కొందరే పుడుతారు. పుట్టాక కొందరు మహాత్ములవుతే... మొదటి కోవ గాంధీజీ అయితే...రెండో కోవకు చెందిన వారు బిక్కుమండ్ల ముత్యాలు. అందుకే గాంధీజీ దేశానికి జాతిపిత అయితే...బిక్కుమండ్ల ముత్యాలు వెల్దండ, కల్వకుర్తి ప్రాంతాలకు జాతిపితగా నిలిచారు. అనితర సాధ్యమైన బాపుజీ బాటలో నడిచి దేశానికే ఆదర్శంగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధులు, వెల్దండ తొలి సర్పంచ్, కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు బిక్కుమండ్ల ముత్యాలు ఆశయాలను కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు. గ్రామ పంచాయతీ, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బిక్కుమండ్ల ముత్యాలు 52వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నెలకొల్పిన ముత్యాలు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి బిక్కుమండ్ల విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆలయంలో బిక్కుమండ్ల ముత్యాలు పేరిట ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా గుండాల రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో ఉన్న ఆయన సమాధి వద్దకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు విచ్చేసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బిక్కుమండ్ల కనిపిస్తే కాల్చేస్తామని హెచ్చరించినా... వెన్నుచూపని

### -వెల్దండ జాతిపిత బిక్కుమండ్ల ముత్యాలు 52వ వర్ధంతి వేడుకలు



ముత్యాలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



బికుమాండ్ల ముత్యాలు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ధీరుడు. నాటి బ్రిటిష్, నిజాం సర్కార్లను ఎదురించి దేశ దాస్య స్రుంకలాలు తెంచడానికి తెగించి పోరాడిన యోధుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో కర్నూల్‌లోని జైలులో కొద్ది రోజులు ఉన్నారన్నారు. సబర్మతి ఒడ్డున బాపూజీ ఆశ్రమానికి చేరుకొని అక్కడ గాంధీజిని కలిసి ఆయన స్ఫూర్తిని పొందారు. ఆ తర్వాత జీవితాంతం బాపూజీ చూయించిన ఆశయ సాధనలో నడిచారని ఆయన పేర్కొన్నారు. నిలువెల్ల స్వార్థం, బంధుప్రీతి రాజ్యమేలుతున్న సమాజంలో సేవే లక్ష్యంగా... సత్యమే మార్గంగా సొంత గూడు లేకున్నా... నిజాయితీగా బ్రతికిన మహా మనిషి ముత్యాలు అని ఆయన సేవలను కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోనే వెల్దండ గ్రామానికి మొదటగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఆయనకు ఉన్న 12 ఎకరాల స్థలంలో విద్యాలయాల కోసం ఉచితంగా అందజేశారు. అట్టి స్థలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాలు నేడు విరాజిల్లుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వై.విజయేందర్‌రెడ్డి, అంజన్ రెడ్డి, వై.కృష్ణారెడ్డి, వజ్రలింగం, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య, కిషన్ రావు, కృష్ణారెడ్డి, క్యాసరపు వెంకటయ్య, రషీద్, సుధాకర్ రెడ్డి, భయ్య మల్లయ్య, పూరి శివ, ప్రభాకర్, రంగయ్య, కృష్ణ ముదిరాజ్, నిరంజన్ గౌడ్, ఎర్ర శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**పెబ్బేరు, ఆగస్టు19 ప్రభాతవార్త :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పెబ్బేరు లైఫ్ స్టైల్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు అజంత వెంకటన్న ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుభాష్ చౌరస్తాలోఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు రహీం, నాగమలయలను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ గుమ్మడం కృష్ణ కుటుంబానికి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కార్యక్రమంలో పాల్గొని సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు.అనంతరం సంఘ కార్యాచరణ, కమిటీ నిర్మాణం తదితర అంశాలను స్థానిక మార్కెట్ యార్డులో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాము, భాస్కర్ ప్రధాన కార్యదర్శి నగరాములు, కోశాధికారి వెంకట్రాంరెడ్డి, సభ్యులు కృష్ణ,విజయ్, చంటి, కురుమూర్తి, బీచ్పల్లి, బాల గౌడ్, మహేష్, జీకే మూర్తి,చిన్నరాజు,విజయ్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ డాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రఫీ యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని సుమారు రెండు వందల ఏళ్ల క్రితమే తెలుసుకుని ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను,విలువలను తెలియజేసిన ఘనత ఆయనదని అలాంటి గొప్ప వ్యక్తి ఫోటోగ్రఫీ ని ప్రపంచానికి పూర్తిగా తెలియజేసిన సందర్భంగా ప్రతీ ఏటా ఇదే రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సినీయర్ ఫోటోగ్రాఫర్ ముస్తఫా,మండల అధ్యక్షులు యం శ్రీకాంత్. కోశాధికారి కె. పవన్, శివకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ఘన సన్మానం



**రాజాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలం ఈద్గాన్ పల్లి గ్రామంలో రూ.45 కోట్ల వ్యయంతో నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసి) కళాశాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని మంగళవారం జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇదిగాని పల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కళాశాల మంజూరుకు దాదాపు 45కోట్ల రూపాయల తెలంగాణ ప్రజా ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషించదగ్గ విషయమని, ఈ ప్రాంతం విద్యాపరంగా మరింత అభివృద్ధికి నోచుకోనుందని, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ పంచాక్షరి, జంగయ్య, బూరం వెంకటేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, కావలిశివకుమార్, ఎం.రమేష్ గౌడ్, మహేందర్, బూరం చెన్నయ్య, కుమ్మరి రాములు, బాసునాయక్,ఏ.మహేందర్, అర్జున్, రామని మహేందర్ జి.సత్యనారాయణ, అంజయ్య శేఖర్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## చిరుత పులి దాడిలో ఆటో డ్రైవర్‌కు గాయాలు

**గండీడ్ ఆగస్టు 19 ప్రభాతవార్త:** గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గత్ప నరేష్ రంగారెడ్డిపల్లి గ్రామం నుండి లింగయ్య పల్లి గ్రామానికి ఆటో నడుపుతూ వెళ్తుండగా అటుగా వస్తున్న చిరుత పులి ఒక్కసారిగా ఆటోడ్రైవర్ పైకి దూకింది. దీంతో భుజానికి గాయమైంది. చిరుత ఆటోలో నుండి అవతలికి దూకి వెళ్లిపోయింది. భయాందోళనలో ప్రజలు గండేడ్ మండలంలోని కొండాపూర్, జంగం రెడ్డిపల్లి, మన్సూర్ పల్లి తదితర గ్రామాల్లో గతంలో చిరుత పులి సంచరిస్తు పశువులను చంపినట్లు సమాచారం. ఆ సంఘటనలు మరువకముందే రంగారెడ్డి పల్లి, లింగాయపల్లి గ్రామాల మధ్య చిరుత ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్‌ను గాయపరచడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. చిరుత పులి బారి నుండి తమను రక్షించాలని ఆయన గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో వివిధ గ్రామాల ప్రజలు చిరుత సంచరిస్తున్న సమాచారాన్ని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్‌లో పిహెచ్‌డి పట్టా పొందిన గుజ్జుల పరమేష్

**చిన్నంబావి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీలో అకాడమీ పిహెచ్‌డి డిగ్రీ ప్రదానంలో భాగంగా వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామ ఉస్మానియా విద్యార్థి గుజ్జుల పరమేష్‌కు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ లోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిహెచ్‌డి పట్టా అందజేశారు. మొబైల్ అడ్హాక్ నెట్‌వర్క్‌లో చేసిన పరిశోధనలు మరియు తన పరిశోధనా పత్రాలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎన్వీ. కోటేశ్వరరావు ప్రొ॥ ఎల్. నిర్మలాదేవి మార్గదర్శకత్వంలో అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించాడు. దీంతో ఆగస్టు 19 మంగళవారం నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ బిరుదును గవర్నర్‌జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా పొందారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ ప్రశంసలు అందుకున్నారు.గుజ్జుల పరమేశ్ మాట్లాడుతూ గ్రామీణ రైతు కుటుంబం నుంచి పిహెచ్‌డి స్థాయికి రావడానికి నిరంతర శ్రమ, పట్టుదల,తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తనకు విజయాన్ని చేకూర్చిందని అన్నారు. తన తాత బోయ గుజ్జుల సూగురీ వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు విద్య బుద్ధులు నేర్పిన దగడపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు.పాఠశాలస్థాయి నుండి తను చదువులో ప్రతిభ కనపరిచారు. 1998,99 పది ఫలితాల్లో దగడపల్లి పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించడం జరిగింది.ఆ తర్వాత ఇంటర్మీడియట్ వనపర్తి, బీటెక్ హైదరాబాద్ జెఎన్టియు యూనివర్సిటీ, పిహెచ్‌డి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు.తన బంధుమిత్రులు, గ్రామస్తులు, విద్య బోధించిన ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రశంసలు పొందారు.

## ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి

**లింగాల ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని లింగాల ఎస్బిఐ బ్రాంచ్ మేనజర్ మృదల్ మోహన్ అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని శాయిన్ పెట గ్రామంలో జన సురక్ష సచ్చురేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత, ప్రమాద బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయసున్న వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రమాదవశత్తు, సాధారణ మరణం సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా జీవిత బీమా లభిస్తుందని తెలిపారు. అదే విధంగా అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈకేవైసీ, నామినీ, ఆన్‌లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జరుప్లా రూపేష్, శ్రీశైలం, గ్రామస్తులు చందర్, ఉసెన్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ గిరిధర్

**ఖిల్లాగణపురం ఆగస్టు19. ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని మండలంలో కూడా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గిరిధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు.కేసుల విషయమే స్థానిక ఎస్సైనరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీసుసిబ్బంది స్థానిక ప్రజలతో కలిసి అప్రమత్తంగా ఉండాలని మండలంలోని పలు వాగులు పొంగిపొర్లుతున్నాయని ప్రజలు ఎవరు ఫోన్ చేసినా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి సూచించారు.

## ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే

**నారాయణపేట, ఆగస్టు19 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని 14వ వార్డ్ కుమ్మరివాడకు చెందిన కుమ్మరి జగదీష్ (27) గత కొంత కాలంగా మూత్రపిండాల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ తప్పనిసరి చేయాలని డాక్టర్లు తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన జగదీశ్ కుటుంబ సభ్యులు నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకరాగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు రూ.2 లక్షలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. ఈరోజు సివిఆర్ భవన్‌లో ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసిని అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సలీం,యువజన కాంగ్రెస్ నాయకుడు బండి. అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ఫోటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ ఎన్నిక

**- అధ్యక్షుడిగా తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గయాజ్**



**జడ్చర్ల ఆగస్టు 19 ప్రకారం:** జడ్చర్ల ఫోటో వీడియోగ్రఫీ అసోసియేషన్ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా తిరుపతి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గయాజ్ కోశాధికారిగా అజయ్ ఎన్నుకొన్నారు. మొత్తం 128 ఓట్ల గాను తిరుపతికి 78 ఓట్లు పొంది అధ్యక్షుడిగా విజయం సాధించాడు. రెండో స్థానంలో కళ్యాణ్ 45ఓట్లు పొందాడు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను మాజీ మంత్రి సి లక్ష్మారెడ్డి, పట్టణ ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు సన్మానించారు.

## చల్లంగా దీవించమ్మా..



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు**



**జడ్చర్ల, ఆగస్టు 19ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జడ్చర్లలోని క్లబ్ రోడ్డులో, నిమ్మబావి గడ్డ, కావేరమ్మపేట, బాదేపల్లి ఊరకుంట బోనాల ఉత్సవాల్లో పాల్గొని లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి పోచమ్మ తల్లిని దర్శిం చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోగాలు దరిచేరకుండా ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఆయనవెంట జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కోడ్గల్‌యాదయ్య, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్,నాయకులు నాగిరెడ్డి, పాలాదిరామ్మోహన్, టైగర్‌నర్సింహ, శ్రీకాంత్, శంకర్ నాయక్, నీరడి శివకుమార్,పిట్టలమురళి, నవీన్‌చంద్ర, సూర్య ప్రకాశ్‌రెడ్డి,జీనురాలసత్యం, అంజిబాబు, కరాటే శ్రీను పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**◆ డ్రైవర్లు ఏ చిన్న తప్పు చేసిన స్కూల్ యాజమాన్యందే బాధ్యత : వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాపరిధిలోని ప్రవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్‌లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని ఎస్పీ పేర్కొన్నారు. స్కూల్‌బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్‌యాజమాన్యం పైనకేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ,ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

### ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, ఆగస్టు19 ప్రభాతవార్త:** చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యక్షసాక్ష్యం ఫోటో అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేక్ కట్‌చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని,విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు.చరిత్రను నమోదు చేయడానికి మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాల వారికి తెలుపడానికి ఫోటోలు ఎంతగానో ఉపకరి స్తాయని వివరించారు. తరతరాల భావోద్వేగాలను,కథలను తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఒకశక్తి వంతమైన మాధ్యమమని చెప్పారు. గతకాలపు జ్ఞాపకాలను పదిలంగా అందించే ఫోటోలు తీపి గుర్తులుగా మిగిలి ఉంటాయని ఎస్పీ అన్నారు.ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్, యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

**రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలి : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**మద్దూర్, ఆగస్టు19 ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాద పూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకో వాలని ఎస్పీ తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు.అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్‌లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరు నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## అలుగు కట్ట ధ్వంసం

**ధ్వంసమైన అలుగు కట్టను పరిశీలించిన గిర్దవార్ శ్రీనివాస్‌గౌడ్**



ధ్వంసం చేసిన అలుగు కట్టను పరిశీలిస్తున్న అధికారులు

**కృష్ణ, ఆగస్టు19 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామం ఊర చెరువు అలుగు కట్టను ధ్వంసం చేసిన వ్యక్తిని గిర్దవార్ శ్రీనివాస్‌గౌడ్ మందలించారు. రైతు తమ పొలంలోకి అలుగునీరు వస్తుందనే కారణంతో చెరువు అలుగు ను ధ్వంసం చేసిన ఘటన గుడెబల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న గిర్ధవారు చెరువు దగ్గరికి వెళ్లి సమస్యను పరిశీలించారు. అనంతరం ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలన చేసి పరిష్కరి స్తామని ఆయన తెలిపారు. చెరువు అలుగును ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల చెరువు కింద ఉన్న పొలాలకు సాగు నీరు సమస్య ఏర్పడుతుందని ఆయన అన్నారు. అలాగే గ్రామస్తు లకు రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఇరిగేషన్ విభాగం భాస్కర్, గిర్దవార్ శ్రీనివాస్ గౌడ్, పోలీసులు, గ్రామస్తుల సమక్షంలో ధ్వంసం చేసిన వ్యక్తి అలుగుకట్టను బాగు చేస్తానని ఒప్పుకున్నాడు.

## ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

**నారాయణపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కోటకొండ అభంగాపూర్ తిరుమలపూర్ బండ గుండా గనిమోనిబండ నేములపల్లి చుట్టు పక్కల 10 గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెరువులు కుంటలకు అలాగే చుట్టుపక్కల పరిసరాలకు శుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డా. ప్రతిభాభారతి గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన కోటకొండ ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాన్ని తెలియజేయాలని అన్నారు. ప్రజలకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాలని. వేడి నీరు తాగాలని సూచించారు.గర్భవతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఆశ వర్కర్లకు తెలియజేయాలని అన్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని పిల్లలకు గోరు వెచ్చటి నీళ్ల తాపించాలి అన్నారు. ఎక్కువగా జలుబు జ్వరం వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని సూచించారు. అందరం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

## ఘనంగా టిఎల్ఎం మేళా

**పెబ్బేరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో సహారా ఫంక్షనల్ వేదికగా నిర్వహించిన మండల టిఎల్ఎమ్ మేళా ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంఈఓ ఎస్.జయ రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢమైనటువంటి విద్యను వెలికి తీసేందుకు ఈఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళాలు ఉపయోగపడతాయని, మంగళవారం రోజు ప్రదర్శించిన టిఎల్ఎం మేళాలో ఉపయోగించిన బోధన పరికరాలను అన్నింటిని పాఠశాలలో ఉపయోగించినట్లయితే విద్యార్థులో సర్వతో ముఖాభివృద్ధిగా తీర్చిదిద్దొచ్చని అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు, గుమ్మడం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరసింహారావు, ఉపాధ్యాయులు చిన్న రాములు,దుర్గాప్రసాద్ యాదవ్, దయానంద్,రవికుమార్,వెంకటేష్, నాగేషు, నరసింహ పాల్గొన్నారు.

## టీఎల్ఎంతో సులభ బోధన

**-జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్**

**భూత్పూర్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎంతో ఉపాధ్యాయులకు సులభ బోధన జరుగుతుందని, దీంతో విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన అవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు.మంగళవారం భూత్పూర్‌లో మండలంలోని దాదాపు 548 మంది ఉపాధ్యాయులు రూపొందించిన 548రకాల టీఎల్ఎంలతో నిర్వహించిన టీఎల్ఎం మేళాను డీఈఓ ప్రారంభించారు.అనంతరం ఏర్పాటైన సమావేశంలో డీఈఓ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సులభతరమైన విద్యకు టీఎల్ఎం ఎంతో దోహదపడుతుందన్నారు.ఇది విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు ఉపకరిస్తుందన్నారు.ఒకే మండలంలో ఇంత పెద్ద సంఖ్యలో టీఎల్ఎంలను తయారు చేయడం సంతోషించతగ్గ అంశమని పేర్కొన్నారు.టీఎల్ఎంల ద్వారా విద్యార్థులు ఆకర్శితులవుతారని, తద్వారా జ్ఞానాన్ని పెంచుకుంటారన్నారు.ఆసక్తికరమైన వాతావరణాన్ని కల్పించడంలో టీఎల్ఎం ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు రవిచంచల వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ఏఎంఓ దుంకుడుశ్రీనివాస్,స్పెషలాఫీసర్‌వేణుగోపాల్,ఎంపీడీఓ ప్రభాకంచారి,ఎంఈఓ ఉషారాణి,సీఎంఓ బాలుయాదవ్‌లతో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాలనాయకులు బాల్‌రాజ్‌గౌడ్,యాదయ్య పాల్గొన్నారు.



భూత్పూర్‌లో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాలో ప్రసంగిస్తున్న డీఈఓ ప్రవీణ్‌కుమార్

## రుణాలు అందించడంలో బ్యాంకులు ముందుండాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, 202526 ఆర్థిక సంవత్సరానికి రూ.4204.49 కోట్ల వార్షిక ప్రణాళికలో తొలి త్రైమాసికానికి రూ.809.25 కోట్ల రుణాలు మంజూరయ్యాయని, ఇది 19.25 శాతమని వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి కేటాయించిన రూ.310.30 కోట్లలో 90.03 కోట్ల రుణాలు, వ్యవసాయేతర రంగాలకు రూ.52.24 కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు.మొత్తం ప్రాధాన్యతరంగానికి కేటాయించిన రూ.38 33.48 కోట్లలో ఇప్పటివరకు రూ.623.96 కోట్ల రుణాలు మంజూరయ్యాయని, ఇది 16.28 శాతమని చెప్పారు.ఆర్బీఐ ఏజీఎంగోమతి మాట్లాడుతూ, జన్‌సురక్ష పీఎంఎస్‌బీవై, పీఎంజెజెబీవై పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో అధిక భీమా రక్షణ పొందవచ్చని సూచించారు. పీఎం జె డి వై ఖాతాలు 10 సంవత్సరాలు పూర్తవుతున్నందున లబ్ధిదారులు తప్పనిసరిగా ఆర్‌ఈకేవైసీ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాబార్డు డీడీఎంషణ్ముఖ చారి,ఎస్‌బీఐ క్రెడిట్ సిఎంజఫ్ఫార్ మొయినుద్దీన్, టిజీబి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, యూబీఐ ఏటిఎంమురళీకృష్ణ, జిల్లావ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్,వివిధ బ్యాంకులప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్ర కృష్ణమ్మ

**మొదటి పేజీ తరువాయి భాగం..**

డ్యాంకు 88,127 క్యూసె క్కుల ఇన్‌ఫ్లో నమోదుకగా, 123.081 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 113.757 టీఎంసీలకు చేరుకున్నది. అదేవిధంగా నారాయణపూర్ జలాశయానికి 1,80,000 ఇన్‌ఫ్లో నమోదుకాగా, 30 గేట్లు ఎత్తిదిగువకు 1,80,500క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పూర్తి సామర్థ్యం 33.313 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 29.872 టీఎంసీలకు చేరింది.ఉమ్మడి పాలమూరులోని జూరాల, కోయిల్‌సాగర్,సంగంబండ గేట్లు ఎత్తివేశారు. శ్రీశైలానికి సుంకేసుల, జూరాల డ్యాంల నుంచి భారీగా వరద వచ్చి చేరుతున్నది. మంగళవారం సాయంత్రం 6 గంటల సమాచారం మేరకు శ్రీశైలానికి జూరాల పవర్ హౌజ్ ద్వారా 24,383క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 2,47,380 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,25,660క్యూసెక్కులవరదజలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం 10గేట్ల 14అడుగుల మేర ఎత్తి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 881.90అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 198.3623టీఎంసీలకు చేరింది. డ్యాంకు 3,90,135క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా 4,43,004క్యూసెక్కులఅవుట్ ఫ్లో నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి కోసం 65,436క్యూసెక్కులు విడుదల చేయగాకుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాలవద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. అదే విధంగా పోతిరెడ్డిపాడుకు30,000క్యూసెక్కులు, హంద్రీ నీవా సృజల స్రవంతి ప్రాజెక్టుకు 2818 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

**జూరాల 40 గేట్లు ఎత్తివేత:** ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీవర్షాలకు ప్రాజెక్టులకు భారీవరద వచ్చి చేరుతున్నది. దీంతో 9గంటలకు అందిన సమాచారం మేరకు 40గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. జలాశయానికి 2,45,000క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.280టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్‌హౌస్‌కు 24,383క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 2,47,380క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 2,72,106క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

**గ్రామాలకు నిలిచిన రాకపోకలు:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు, చెరువులు అలుగులు పారుతున్నాయి. చాలా చోట్ల ప్రధాన రహదారుల మీదుగా ఉధృతంగా వరద ప్రవాహం వెళ్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వరద పరిస్థితిపై సమీక్షించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఎవరు కూడ సెలవులపై వెళ్లరాదని అందుబాటులో ఉండాలనిఆదేశాలు జారీ చేశారు. వాగులు ప్రవహిస్తున్న చోట దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**పర్యాటకుల తాకిడి:** ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాలతోపాటు కోయిల్‌సాగర్ గేట్లు కూడా ఎత్తడంతో పర్యాటకులు తన్మయత్వం పొందుతున్నారు.ఉమామహేశ్వర క్షేత్రం వద్ద వందల అడుగులు పైనుంచి జాలువారే అందాలు పర్యాటకులను ఇట్టే కట్టిపడేస్తున్నాయి. ప్రకృతి రమణీయత నడుమ వరదపొంగును, చిరుజల్లుల తుంపరను ఆస్వాదిస్తున్నారు. హైదరాబాద్ లాంటి ఇతర ప్రాంతాలనుంచి సైతం ప్రాజెక్టులవద్దకు చేరుకుంటున్నారు.శ్రీశైలానికి పర్యాటకులు పోటెత్తారు. గేట్లు ఎత్తడంతో పాలపొంగులాంటి చిరుజల్లులు తనువును తాకడంతో అనుభూతి పొంది ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. అయితే డ్యాంల వద్దతగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

## గంజాయి పట్టివేత

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అమ్ముతున్నట్లు తెలిపారు. వివరా ల్లోకెళ్తే 1. భాను ప్రసాద్ గౌడ్ తండ్రికృష్ణయ్య గౌడ్(22)2.నీరిడి సాయిరాం,3.మంథని సాయి కుమార్‌వారి వద్దనుండి 150 గ్రాముల గంజాయి, రూ.5000ల నగదు, 03 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిపై ఎన్.డీ.పి.ఎస్ యాక్ట్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.మక్తల్ మండలంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవించిన, నిల్వ ఉంచిన ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఎస్సైతో పాటు మక్తల్ పోలీసులు మనోహర్ రెడ్డి నరేష్ శశిధర్ శ్రీను ఉన్నారు.

## గుడులే టార్గెట్‌గా దొంగతనాలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ తెలిపారు.మంగళవారం భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ వెంకటేశ్వర్లు,సీఐ రామకృష్ణలతో కలిసి జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ అదుపులోకి తీసుకున్న నిందుతుడు కరుణాకర్‌ను మీడియా మందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రెండేళ్లుగా దేవాలయాలే లక్ష్యంగా వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా పోయిన తోక కరుణాకర్‌ను సీసీకుంట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు చెప్పారు.బోయ సామాజిక వర్గానికి చెందిన తోక కర్ణాకర్ వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌కు చెందిన వాడు.ఇతను గత రెండేళ్లుగా దేవాలయాలే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు.2023లో పెద్దమందడి టెంపుల్‌లో దాదాపు రు.50వేల విలువ చేసే ఆభరణాలు, 2024 పెద్దమందడితో పాటు మానోపాడ్,ఇటిక్యాల మండలాల్లోను,ఈ ఏడాది మదనాపురం, వనపర్తి, ఇటిక్యాల, కొత్తకోట, ఎబ్బేర్,సీసీకుంట మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడ్డాడని జిల్లా ఎస్పీ తెలిపారు. సీసీకుంట మండల కేంద్రంలోని గంగా భవానీ టెంపుల్‌లో ఈ నెల ఒకటవ తేదీన పదిన్నర గంటలకు చోరీకి పాల్పడి దాదాపు రు,2లక్షల విలువ చేసే ఆభరణాలు అపహరించినట్లు తెలిపారు.ఇదే మండలంలోని శ్రీ అంజనేయస్వామి దేవాలయంలో చోరీకి పాల్పడినట్లు ఎస్పీ వివరించారు.దొంగతనాలకు సంబంధించి రు.2లక్షల 96వేల 200ల నగదుతో పాటు స్వాధీనం చేసుకున్న రెండు బైకులను రికవరీ చేసినట్లు తెలిపారు.నిందితుని పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించి సీసీకుంట ఎస్సై రాంలాల్‌ను పర్యవేక్షించిన సీఐరామకృష్ణను జిల్లా ఎస్పీ డి జానకి అభినందించారు.